# జాతీయ రహదారులకు భూసేకరణ పూర్తిచేయండి..

**- జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకం పకడ్బందిగా నిర్వహించండి**



**నంద్యాల, ఫిబ్రవరి 3, ప్రభాతవార్తః** నంద్యాల జిల్లా పరిధిలో గల జాతీయ రహదారులు, 90 రోజుల ఇళ్ళ పట్టాలు, పరా ్యటక కేంద్రాలు, ప్రభుత్వ భవనా లకు అవసరమయ్యే ్య భూసేకరణ త్వరగా పూర్తిచేయాలని సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో వైయస్ఆర్ సెంటనరీ హాల్‌లో మాట్లాడారు. స్పందన అర్జీలు, పౌర సరఫరాలు, ఇళ్ళ పట్టాలు కోర్టు కేసుల సత్వర పరిష్కారం కోసం రెవి న్యూ అంశాలపై జాయింట్ కలెక్టరు నిశాంతితో కలిసి అన్ని మండలాల తహాశీల్దార్‌లు, ఆర్డీఓలతో సుధీర్ఘ ్ఘ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ భూ సేకరణ ప్రక్రియ మందకొడిగా సాగుతుందని వచ్చేవారానికి పూర్తిచేస్తామని అధికారులు తెలిపారు. భూ ఆక్రమణలు, రెవిన్యూ రికార్డుల సవరణలు, పట్టాదారు పాసుపుస్తకాలు, మ్యూటేషనన ధరఖాస్తులపై ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయా లని సూచించారు. జగనన్న భూ హక్కు, భూ రక్ష పథకం కింద గ్రౌండ్ ట్రూతింగ్ వ్యాల్యువేషన్ సమగ్ర రీసర్వే అంశాలు సమగ్రంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకొని పరిష్కారం చూపాలన్నారు. స్పందన దరఖాస్తులు రీ ఓపెన్ కాకుండా విథిన్ఎస్ఎల్ఏలోనే ఉండేలా చర్యలు తీసుకోవా లని సూచించారు. జేసి నిశాంతి మాట్లాడుతూ ఎసీ ్స కమ్యూనిటికి సంబంధించి శ్మశాన వాటికలకు ప్రభుత్వ భూములను గుర్తించాలన్నారు. జాతీయ రహదారులు 340-సి, 340-బి, 167లకు సంబంధించి భూ సేకరణ ప్రక్రియ పూర్తిచేయాలన్నారు. సమీక్ష సమావేశంలో డిఆర్వో పుల్లయ్య, నంద్యాల, డోన్, ఆత్మకూరు ఆర్డీఓలు శ్రీనివా సులు, వెంకటరెడ్డి, దాసు, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెం


# కర్నూలు । నంద్యాల
# వార్త

4 ఫిబ్రవరి 2023 శనివారం పేజీలు 4


# జగనన్న ఇల్లులు..గాల్లో మేడలు..!

**- మూడు సంక్రాంతి పండుగలు ముగిసినా.. మూడు అడుగుల ఎత్తు కూడా కట్టని ఇండ్లు..**

**- జగనన్న నా ఇల్లు యాడన్న అంటున్న లబ్దిదారులు..**





**ఆదోని,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త:** ఆదోని పట్టణం అర్బన్ లేఔట్‌లో జగనన్న కాలనీకి సంబంధించి మండగిరి పంచాయతీలో వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తరువాత 2020జనవరి మాసంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా ప్రతి పేదవాడికి ఇల్లు అనే కార్యక్రమం క్షేత్రస్థాయిలో ఎన్నో హంగులు, ఆర్భాటాలతో ఏర్పాటు చేసిన విషయం పాఠకులకు విధితమే. ఆదోని అర్బన్‌లో కూడా సుమారు 187.83ఎకరాల్లో 10046ఖాళీ స్థలాల పట్టాలు వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పుడు ఇచ్చింది. గతంలో జగనన్న కాలనీకి సంబంధించిన ఆ భూముల కొనుగోలులో కూడా అధికారులు, పాలకుల నడుమ అంతర్గత ఒప్పందాలు జరిగి అప్పట్లో కొందరు రైతులు తిరగబడ్డారు కూడా. అయినా కొందరు భాధితులు భయానికో..బానిసత్వానికో..అప్పట్లో ఆ విషయం ఆదోని పొలిమేర దాటలేకపోయిందనడంలో వింతలేకపోలేదు. ఈ భూముల విషయమై అప్పట్లో కొందరు ఆన్‌లైన్ స్పందనలో ఫిర్యాదు చేసి మేము నష్టపోయామని తెలిపినా విచారణకు వచ్చిన వారు చుట్టం చూపుగా వచ్చారు కానీ అంత పెద్దమొత్తంలో డబ్బులు చేతులు మారినా..?అప్పట్లో ఏ అధికారిపై కూడా చర్యలు తీసుకోకపోగా..వచ్చిన వారు కూడా చేయి తడుపుకుని పోయారని బలమైన ఆరోపణలు నియోజకవర్గ ప్రజల చెవిలో గుసగుసలాడాయి. సరే ఇదంతా పాత చింతకాయపచ్చడనుకోండి ప్రస్తుతం జగనన్న కాలనీ విషయానికి వస్తే..జగనన్న ఇల్లులు..గాల్లో మేడలులా తయారైందని చెప్పొచ్చు. అప్పట్లో ప్రభుత్వం పట్టాలు మంజూరు చేసే సమయంలో లబ్దిదారులకు మూడు ఎంపికలతో శ్వేతపత్రం విడుదల చేసింది. మొదటిది మీరే ఇల్లు నిర్మాణం చేసుకోండి,రెండోది మేము చేయిస్తాం,మూడోది గుత్తేదారుడి ద్వారా చేయించుకోండని ప్రభుత్వం దిశానిర్దేశం చేస్తే ఇళ్లస్థలాలు పొందిన లబ్దిదారులందరు ప్రభుత్వమే కట్టించాలని అర్జీలు ఇచ్చారు. ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.1లక్ష80వేలు మంజూరు చేసింది. అందులోనే రాయితీలో 484కిలోల ఇనుము,90బస్తాల సిమెంటు,ఇసుక డబ్బులు తీసేసి,మూడు దఫాల్లో లబ్దిదారుల ఖాతాలో నగదు జమచేస్తామని అధికారికంగా తెలియజెప్పి మాసాలు ముగిసినా జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణం ఒక్క అడుగుకూడా ముందుకు కదల్లేనందుకు పొదుపు మహిళలు,జగనన్న కాలనీలో పట్టాలు పుచ్చుకున్న వారికి మెప్మా వారు కూడా మరో అడుగు ముందుకేసి యస్ హెచ్ జీ కింద రూ.35వేలు ఆర్థిక సహాయం చేస్తాం నిర్మించుకోండని మీటింగులపై మీటింగులు పెట్టి వాలంటరీ నుండి కలెక్టర్ వరకు చెప్పినా పదుల సంఖ్యలో కూడా లబ్దిదారులు ముందుకు రాకపోయేసరికి పాలకులు,అధికారులు తలపట్టుకుని ఎట్టకేలకు పక్క జిల్లాకు చెందిన ఓ గుత్తేదారుడిని రంగంలోకి దించేశారు. మొదటి విడతగా గుత్తేదారులు 5వేల ఇళ్ల నిర్మాణం చేపడతానని ఆగమేఘాలపై భూమిపూజలు చేసి మిషనరీలు,ముత్తాలవారిని దించి లబ్దిదారులందరికి మషిపూసి మారేడుకాయ చేశారని చెప్పొచ్చు. ఇప్పుడు గుత్తేదారుడి దందా జగనన్న కాలనీలో నడుస్తుంది. అధికారులు,పాలకులు గుత్తేదారులందరు చేయిచేయి కలిపి జగనన్న ఇల్లులు..గాల్లో మేడలు..అనే గొప్ప కార్యక్రమం ఆదోనిలో కొనసాగుతుందని చెప్పకనే చెప్పొచ్చు. జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలను పర్యవేక్షిస్తున్నామని వచ్చిన వారందరు కాంతిచిత్రాలు తీసుకుంటూ చుట్టంచూపుగా చూసేలుతున్నారు గాని రోజుకు ఎన్ని బేస్‌మెంట్ స్థాయికి వచ్చాయి,ఎన్ని నిర్మాణాలు జరుగుతున్నాయి. రోజుకు 5నుంచి 10వరకు కేవలం మూడు అడుగుల ఎత్తు వరకు మాత్రమే పనులు చేస్తే మొత్తం 10వేల ఇళ్ల నిర్మాణం ఎన్ని సంవత్సరాల కాలం పడుతుందనేది తెలియకపోవడం అధికారుల,పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలిచిందనడంలో నిజంలేకపోలేదు. మూడు సంక్రాంతి పండుగలు ముగిసినా పదుల సంఖ్యలో కూడా ఇల్లు మూడు అడుగుల ఎత్తుకు కూడా నోచుకోని నిర్మాణాలు చేపట్టారంటే అధికారులు,పాలకులు గుత్తేదారుల వలన ప్రభుత్వ చేతగాని తనానికి నిదర్శనంగా నిలిచిందనడంలో సందేహం లేకపోలేదు. లబ్దిదారులు మాత్రం నిర్మాణాలు జరిగే ప్రదేశానికి వచ్చి నత్తనడకన నడుస్తున్న పనులను చూసి జగనన్న నా ఇల్లు యాడన్న అని వెతుక్కుంటున్నారు.

# 18 మంది చిన్నారుల విష్యతుల్యం.. ఆసుపత్రిలో చేరిక..!

**- కలుషిత నీరు, విషవాయువుతో అస్వస్థత**

**- పోలూరు సెయింట్ జాన్ ప్రైవేట్ పాఠశాలలో సంఘటన**







**నంద్యాల, ఫిబ్రవరి 3, ప్రభాతవార్తః** పాఠశాలకు చదువుకోవడానికి చిన్నారులను పంపితే అక్కడ కలుషిత నీరు, విషవాయువులతో చిన్నారులు అస్వస్థతకు గురై తీవ్ర, దగ్గు, అయాసం పడడంతో సమయానికి అంబులెన్స్ ద్వారా నంద్యాల జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించడంతో వారు ప్రాణప్రాయం నుంచి తప్పించుకున్న సంఘటన జిల్లా పరిధిలోని నంద్యాల మండలం పోలూరు సెయింట్‌జాన్ పాఠశాలలో చోటుచేసుకుంది. గత రెండు రోజులుగా పాఠశాల పరిసర ప్రాంతాల్లో దుర్గంధభరితమైన మురుగునీరు ఉండడం, పాఠశాల చట్టుపక్కల ప్రాంతాల్లో పొలాలు ఉండడంతో ఆ గాలి, ఆ కలుషీత నీరు వల్ల వారికి ఈ సంఘటన చోటుచేసుకుంది. శుక్రవారం ఉదయం పాఠశాలకు వచ్చిన చిన్నారులు 6 నుంచి 9 సంవత ్సరాల చిన్నారులు ఆ కలుషిత గాలి తో 18 మంది విద్యార్థులు అస్వస్థ తకు గురయ్యారు. సిఐ, ఎస్ఐలు నాగరాజు, బండిఆత్మకూరు ఎస్ఐ బాబులు సంఘటన స్థలానికి చేరుకొని విద్యార్థులతో మాట్లా్లడారు. పోలీ సులు, విద్యార్థులకు మెరుగైన చికిత్సను అందించేందుకు వైద్యులతో చర్చించారు. ఆసుపత్రికి చేరిన చిన్నారులకు తక్షణమే వైద్యసిబ్బంది మెరుగైన చికిత్స అందించి చిన్నారుల ప్రాణాలను కాపాడారు. పాఠశాల కరస్పాండెంట్ యోహాన్ మాట్లాడుతూ పాఠశాల పక్కన పొలం ఉందని, పొలంలో పశువుల మేత కోసం పచ్చగడ్డి వేశారని ఆప్రాంతమంతా మురుగునీరు, కుంటలా మారిపోయిందని అందులో నుంచి వచ్చే దుర్వాసన చెడుగాలి మూలంగా గత రెండురోజులుగా చిన్నారులు దగ్గు, అయాసంతో బాధపడుతున్నారని శుక్రవారం మరింత ఎక్కువ కావడంతో వారిని నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో మెరుగైన చికిత్స అందిస్తున్నారన్నారు. డాక్టర్లు మాట్లాడుతూ చిన్నారులకు ఎలాంటి ప్రాణపాయం లేదని తల్లిదండ్రులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఇంకా మెరుగైన చికిత్స అందిస్తామని సిఐ రవీంద్రకు, తల్లిదండ్రులకు తెలిపారు. సిఐ రవీంద్రను ప్రభాతవార్త వివరణ కోరగా పోలూరు సెయింట్ జాన్ ప్రైవేట్ పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించామని, పాఠశాల పక్కనే 10 మీటర్ల దూరంలో కూడ ఇళ్ళ, నివాస గృహాలున్నాయని నివాసం ఉన్న కుటుంబాలను అక్కడనున్న పిల్లలకు కూడ ఎలాంటి దగ్గు అయాసం వంటి సమస్యలు లేవని పాఠశాలలో ఉన ్న పిల్లలకు మాత్రమే ఈ విధంగా ఉందని ఈసంఘటనపై పూర్తి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. మండల విద్యాశాఖాధికారి బ్రహ్మాం, సిఆర్పీ పుల్లయ్యలను వివరణ కోరగా పాఠశాల చుట్టు ఉన్న మురుగునీటి కారణంగానే ఈసంఘటన జరిగిందని యాజమానా ్యనికి తగిన జాగ్రత్తలు, సలహాలు ఇచ్చామని భవిష ్యత్తులో ఇలాంటి సంఘటనలు జరిగే ప్రభుత ్వ పరంగా తీవ్ర చర్యలు తీసుకొని పాఠశాల గుర్తింపు కూడ రద్దుచేసేందుకు సిఫారసు చేస్తామని హెచ్చరించారు.

# అంగన్‌వాడీ కేంద్రాల.. పనితీరు అస్తవ్యస్తం..!

**- మరుగుదొడ్లు లేని అంగన్‌వాడీ కేంద్రాలు ll**

**- మరుగుదొడ్లు ఉన్నప్పటికి వాటికి తాళాలు**

**- అంగన్‌వాడీకి వచ్చే గుడ్లు, చిక్కిలు, పాలు.. పక్కదారి పడుతున్న వైనం**





**బండిఆత్మకూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్తః** చిన్నారుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు 3 నుంచి 5సంవత ్సరాల చిన్నారుల కోసం ప్రతి గ్రామంలో పెట్టిన అంగన్ వాడీ కేంద్రాల పనితీరు అస్తవ్యస్తంగా ఉంది. కొన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో పాలు, కోడిగుడ్లు నాశిరకంగా ఉండడం, పాలు గడ్డలుగా మారి విద్యార్థులకు, గర్భిణి స్త్రీలకు పంపిణి చేయడంతో వారు తీవ్ర అనారోగ్యానికి గురికావడం పాఠకులకు విధితమే. జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా చిన్నారులకు పౌష్టికారహారం అందించడంలో భాగంగా చిక్కిలు కూడ ప్రభు త ్వం సరఫరా చేస్తుంది. బండిఆత్మకూరు మండలంలో 48 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. అందులో సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో 14 అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వం లక్షలాది రూపాయలు అద్దెరూపంలో చెల్లించడం విశేషం. కొన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు ఉన్నప్పటికి కొన్నింటికి తాళాలు వేసి ఉన్నాయి. మరుగుదొడ్ల నిర్వహణ కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికి వాటిని ఉపయోగించడం లేదు. కొన్ని పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర ్వహణ విద్యార్థులే చేస్తుండడం విశేషం. మండలంలో మరుగుదొడ్లు లేని అంగన్‌వాడీ కేంద్రాలు 11 ఉన్నాయి. మండలంలో కొన్ని అంగన్‌వాడీలు సమయ పాలన పాటించటం లేదని కొందరు సిబ్బంది సొంత పనుల్లో బిజిగా ఉండడం,మరికొంత మంది విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తుండడంతో కొన్ని గ్రామాల్లో గ్రామ ప్రజలు నిలదీసినట్లు తెలుస్తోంది. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల భవిష్యతు ్కోసం పాటుపడాలని తల్లిదండ్రులు అవేదన చెందుతున్నారు. మరుగుదొడ్లు లేకపోవడంతో అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే గర్భిణిలు బాలింతలు అవస్థలు పడుతున్నారు. సోమయాజులపల్లె అంగన్‌వాడీ కేంద్రం గత మూడు నెలల నుంచి టీచర్ లేకపోవడంతో చిన్నారులు విద్యాబోధనకు దూరం అవుతున్నారు. కాకనూరు అంగన్‌వాడీ కేంద్రం నందు మరుగుదొడ్లు ఉన్నప్పటికి నిరుపయోగంగా ఉన్నాయి. అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు మెరుగుపరిచేందుకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విశేషం. అధికారులు ఇలా వచ్చి అలా వెళ్తుండడంతో అంగన్‌వాడీ కేంద్రాల సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న అరోప ణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం కోట్లాది రూపాయలు అంగన్‌వాడీలో చదివే చిన్నారులకు, గర్భిణి స్త్రీలకు పోషకవిలువలు పెంచేందుకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న వాటిపై అధికారులకు పట్టిపట్లనట్లు వ్యవహరిస్తున్నారని ఏదైనా సంఘటన జరిగితే అధికారులు హడావిడి చేసి తూతూ మంత్రంగా చర్యలు చేపట్టడం విశేషం. అంగన్‌వాడీ కేంద్రాల పనితీరుమెరుగుపడి చిన్నారుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు అంగన్‌వాడీ కేంద్రాలు పారదర్శకంగా ఉండేందుకు జిల్లా కలెక్టరు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు, ప్రజాసంఘాలు కోరుతున్నారు.

# ప్రాంతం అభివృద్ధి చెందాలంటే బలమైన నాయకత్వం అవసరం..





**ఆదోనిటౌన్, ఫిబ్రవరి03, ప్రభాతవార్త ;** ఏదైనా ప్రాంతం అభివృద్ధి చెందాలంటే బలమైన నాయకత్వం అవసరమని, అందుకు ప్రజాస్వామ్యంలో అనుక్షణం ప్రజల కోసం పరితపించే వారిని ఎన్నుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని బీజేపీ మాజీ రాజ్యసభ సభ్యుడు టి.జి.వెంకటేష్ అన్నారు. శుక్రవారం స్థానిక ద్వారకా ఫంక్షన్‌హాలులో బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను మంత్రిగా ఉన్న సమయంలో ఆదోని ప్రాంత అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టానని చెప్పారు. ఎన్నో ఎత్తిపోతల పథకాలను కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు. ఏపీలో రాయలసీమ ప్రాంతం పూర్తిగా వెనకబడి ఉన్నదని, ఈ ప్రాంత అభివృద్ధికి బీజేపీ పార్టీ ప్రత్యేక దృష్టి పెట్టి ప్రత్యేక డిక్లరేషన్ చేసిందన్నారు. అపారమైన ఖనిజసంపద, పుష్కలంగా నీరు ఉన్నప్పటికీ రాయలసీమ ప్రాంతం పాలకుల నిర్లక్ష్యం వల్ల వెనకబడిందని చెప్పారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష ్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు చిరంజీవిరెడ్డి, చంద్రమౌళి, విట్టా రమేష్, పార్థసారథి, రామస్వామి, నరసింహా, ప్రకాష్‌జైన్, మలేకర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబువి దిగుజారుడు రాజకీయాలు..!

**- నంద్యాలలో చెల్లవి.. ప్రజాక్షేత్రంలో ఏవరి సత్తా ఏమిటో...**



**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్తః** చంద్రబాబువి దిగజారుడు రాజకీయాలని నంద్యాల్లో చెల్లవని...ప్రజాక్షేత్రంలో ఏవరి సత్తా ఏమిటో తెల్చుకుందామని నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తన స్వగృహంలో విలేరుల సమావేశంలో మాట్లాడుతూ ఒకేమాట ఒకే బాట మాట ఇస్తే మాట తప్పని. మడమతిప్పని నైజమన్నారు. రాజకీయ జీవితానికి హీరో జగన్‌మోహన్ రెడ్డి అయితే ఆయనతోటే మా ప్రయాణం ఉంటుందన్నారు. తెదేపా నాయకులు టిడిపిలోకి పోతున్నామని కథనాలు సృష్టించి అరోపణలు చేస్తున్నారని వారి ఎత్తుగడలు అందరికి తెలుసన్నారు. విలువలతో కూడిన రాజకీయం మా నైజం అన్నారు. ఏవరి సత్తా ఏమిటో ప్రజాక్షేత్రంలో తేలు ్చకుందాం రండని సవాల్ విసిరారు. రాయలసీమ బిడ్డగా మాకు విలువలున్నాయని అడవారిమీద కాలుదువ్వే స్థాయికి దిగజారుడు స్వభావం కాదన్నారు. తనపై ఛాలెంజ్ చేయడం బురదజల్లె రాజకీయాలు చేయడం తగదన్నారు. ఉప ఎన్నికల్లో అధికార పక్షం నుండి ప్రతిపక్ష పార్టీలోకి వచ్చామని ఏవరు అధికార పక్షం పార్టీలోకి పదవుల కోసం వెళ్లారో రాష్ట్రంలో అందరికి తెలుసన్నారు. ప్రజాక్షేత్రంలో 35 వేల ఓట్ల మెజార్టీతో నంద్యాల ప్రజలు అధికారం కట్టబెట్టారన్నారు. జవాబు చెప్పాల్సి వస్తే నంద్యాల ప్రజలు తనకు అధికారం అందించిన వారు మాత్రమే గ్రహించగలరన్నారు. కౌన్సిల్ మీటింగ్‌లో గొర్రెలని అనలేదని సభ గౌరవాన్ని పాటించి మాట్లాడింది తప్పా ఆ మాట అనలేదన్నారు. తన గురించి ఏవరైనా మాట్లాడాలంటే ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని హితువుపలికారు. మీ కుటుంబ సభ్యులే మీ ఇంటిముందు ధర్నాలు చేసేది అక్కడ ఉన్న మీ పరిస్థితిని ముందు చుసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇసాక్‌బాష, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, వైసీపీ కౌని ్సలర్ అరీఫ్ నాయక్, మజీద్, వైసీపీ నేతలు జాకీర్ హుసేన్, సాయిరాంరెడ్డి, అమృతరాజ్ తదితరులున్నారు.

**నంద్యాల మెడికల్ కళాశాల అనుమతికి కోర్టు గ్రీన్‌సిగ్నల్:** నంద్యాల ప్రజలు ఎంతోకాలం నుంచి ఎదురుచుస్తున్న మెడికల్ కళాశాల ఆసుపత్రి నిర్మాణ పనులకు కోర్టు అనుమతి ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అనాడు ఎన్నికల ప్రచారంలో నంద్యాల జిల్లాగా ఏర్పాటుతో పాటు మెడికల్ కళాశాలకు 500 కోట్ల నిధులు మంజూరు చేశారన్నారు. నంద్యాల అభివృద్ధిని ఏవరు అపడం తరం కాదని అందుకు నిదర్శనమన్నారు. ఈకార్యక్రమంలో వైసీపీ నేతలు పాల్గొన్నారు.




## రోగాల బారిన పడకుండ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**దేవనకొండ,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త :** ప్రజలు రోగాల బారిన పడకుండ తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి ఆస్పరి సాయిబాబా,సిహెచ్ఓ భాగ్యలక్ష్మిలు అన్నారు. శుక్రవారం డ్రేడే ఫ్రైడే కార్యక్రమం మండల కేంద్రంలోని దేవనకొండలో నిర వ్రహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోమలు వ్యాప్తి చెందకుండా నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు వాటి వల్ల వచ్చు వ్యాధులపై అవగాహన కల్పించమన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రామమోహన్,హనుమంతమ్మ ,ఏఎన్ఎంలు,ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## సచివాలయాన్ని తనిఖీ చేసిన ప్రాజెక్టు అధికారి



**ఆత్మకూరు,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త:** మండల పరిధిలోని వడ్లరామాపురం గ్రామంలోని సచివాలయాన్ని శ్రీశైలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రవీంద్రారెడ్డి అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. సచివాలయ సిబ్బంది తప్పని సరిగా సమయపాలన పాటించాలని, ప్రభుత్వం అంధించే సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికి అందేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి కె.జి.నాయక్ పాల్గొన్నారు.

## పెండేకల్ ఆర్ఎస్‌లో 8న దస్తగిరి స్వామి ఉరుసు



**తుగ్గలి,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెండేకల్ ఆర్ఎస్ గ్రామంలో ఈ నెల 8 నుంచి శ్రీశ్రీశ్రీ దస్తగిరి స్వామి ఉరుసు మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు దర్గా పూజారులు,దర్గా కమిటీ పెద్దలు తెలిపారు. కొలిచిన వారికి కొంగుబంగారంగా వెలుగొందుతున్న దస్తగిరి స్వామి ఉరుసు ఈ నెల 8న ప్రారంభమవుతుందని 8న గంధం,9న ఉరుసు,10న కనుమ ఉంటుందని తెలిపారు. దీంతో భక్తులు స్వామివారిని భక్తిశ్రద్దలతో దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గోపుర కలశ ప్రతిష్టాపన



**హొళగుంద,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త :** మండల పరిధిలోని వందవాగిలి గ్రామంలో శ్రీ తిమ్మప్ప(వెంకటేశ్వరస్వామి) దేవాలయంలో నూతన గోపుర కలశ ప్రతిష్టాపన కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మహిళలు,చిన్నారులు పంచ కలశాలు పట్టి అశేష జనవాహిని మధ్య బీరప్పడోళ్లు,మేళతాళాలతో స్వామి వారిని ఊరేగించి గంగిపూజ,గోపూజ,విష్ణుసహస్ర నామ హోమాలు జరిగాయి. విచ్చేసిన భక్తులకు అన్నదాన వసతి కల్పించారు.

## విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి



**వెల్దుర్తి,ఫిబ్రవరి3,ప్రభాతవార్త :** విద్యార్థులు అర్థమయ్యేలా బోధించాలని ఉపాధ్యాయులకు ఎంఇఓ ఇందిర సూచించారు.మండలంలోని యాదరాళ్ల గ్రామంలోని ఎంపిపిఎస్ పాఠశాలను ఆమె శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు.పాఠశాలలో రికార్డులు పరిశీలించారు.విద్యార్థుల చదువుపై వారితోనే మాట్లాడారు.విద్యార్థులకు జగనన్న గోరుముద్దలో అందిస్తున్న మధ్యాహ్నభోజనంలో కొత్తమెనూ పాటిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు.మధ్యాహ్నభోజనాన్ని ఆమె రుచి చూశారు.విద్యార్థుల హాజరును పరిశీలించగా 58 మందికి 50 మంది హాజరైనట్లు గుర్తించారు.ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

## 5న నాగదేవత ప్రతిష్ట

**దేవనకొండ,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఈదుల దేవరబండ గ్రామ సమీపంలో వెలసిన శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామి దేవాలయంలో ఈ నెల 5వ తేదీన నాగదేవత విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం జరుగుతున్నట్లు దేవాలయ నిర్వాహకులు తెలిపారు. నాగదేవత ప్రతిష్ట కార్యక్రమానికి ప్రతిఒక్కరు హాజరై అమ్మవారి అనుగ్రహం పొందాలన్నారు. అలాగే అశ్వర్థ నారాయణస్వామి కళ్యాణోత్సవం జరుగునని తెలిపారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు.

## అక్రమ నాటుసారా అక్రమ మద్యం పై విస్తృత దాడులు....



**కర్నూలు క్రైమ్,ఫిబ్రవరి,03,ప్రభాతవార్త ః-** అక్రమంగా నాటుసారా తయారి నిల్వ అక్రమ మద్యం అక్రమ రవాణా అమ్మకాల పై జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు జనవరి నెల రోజులుగా జిల్లా పోలీసు యంత్రాంగం సెబ్ అధికారులు స్పెషల్ పార్టీ పోలీసులు సిబ్బంది స్పెషల్ డ్రైవ్ నిర్వహించి విస్తృతంగా దాడులు చేశారని సెబ్ అడిషనల్ ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ శుక్రవారం ఒక ప్రకటనలో వివరాలను విడుదల చేశారు.జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ పరివర్తన కార్యక్రమంలో భాగంగా నాటుసారా నిర్మూలనకు జిల్లా పోలీసులు సమిష్టగా జనవరి నెలలో నాటుసారా స్థావరాల పై విస్తృతంగా దాడులు నిర్వహించడం జరిగిందన్నారు.నాటుసారా పై విస్తృతంగా దాడులుః-నాటుసారా పై 38కేసులుల 61 మంది అరెస్టు 843 లీటర్ల నాటుసారా సీజ్ 510 లీటర్ల నాటుసారా బెల్లం ఊట ధ్వంసం 450 కేజిల బెల్లం వ్యాపారులు అరెస్టు 5 వాహనాలు సీజ్ చేయడం జరిగింది.అక్రమ మద్యం పై 122 కేసులు 148 మంది అరెస్టు 3110 లీటర్ల మద్యం సీజ్ 30 వాహనాలు సీజ్ నాటుసారా పై 12 మందిని బైండోవర్ చేయడ జరిగింది అక్రమ మద్యం పై 14 మందిని బైండోవర్ చేయడం జరిగింది.బ్రిచ్ ఆఫ్ బౌండ్ షరతులను ఉల్లంఘించిన ముగ్గురి పై బా ండ్లు జప్తు చేసి 26 వేల రూపాయాలు జరిమాన విధించడం జరిగింది .నాటుసారా పై విస్తృతంగా గ్రామాలలో ఆర్ ఎస్సై 12 మంది స్పెషల్ పార్టీ పోలీసులచే దాడులు చేస్తున్నామన్నారు.ప్రజారోగ్యానికి హాని కలిగించే అక్రమ నాటుసారా తయారి అక్రమంగా మద్యం రవాణా విక్రయాలకు పటుమార్లు పాల్పడే వ్యక్తుల పై పిడి య్యాక్ట్‌లు కూడా నమోదు చేయడం జరుగుతుందని సెబ్ అడిషనల్ ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ తెలిపారు.

## మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన ఎంపిడివో

**సిబెళగల్,ఫిబ్రవరి3,ప్రభాతవార్త:** సిబెళగల్ మండల కే ంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్ పాఠశాలను ఎంపిడివో ఏ.సి.రాముడు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.తనిఖీలో భాగంగా మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థిని,విద్యార్థులతో కలిసి ఎంపిడివో రాముడు భోజనం చేశారు.ప్రభుత్వం నిర్ధేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని వంట నిర్వాహకులకు ఎంపిడివో సూచించారు.విద్యార్థులకు అందించే భోజనంలో రాజీపడకూడదని భోజనంలో నాణ్యత లోపించకుండ చూసుకోవాలని,వంటలు చేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయుడికి ఎంపిడివో సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ,ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలిస్తున్న ఎంపిడివో రాముడు

## ఉత్తమసేవ పథకాలు అందుకున్న సచివాలయం ఉద్యోగులకు సన్మానం



**వెల్దుర్తి,ఫిబ్రవరి3,ప్రభాతవార్త :** గణతంత్ర్యదినోత్సవం సందర్బంగా మండల పరిధిలో ఉత్తమసేవలు అందించిన సచివాలయం ఉద్యోగులకు శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో సన్మానం నిర్వహించారు. గోవర్ధనగిరి-2 సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ ఉలువ మహేష్,నర్సాపురం డిజిటల్ అసిస్టెంట్ రియాజ్,వెల్దుర్తి-1 పంచాయతీ కార్యదర్శి చింతకాయల శ్రీనివాసులకు ఎంపిడిఓ శ్రీనివాసరావు,ఇఓఆర్డీ నరసింహులు చేతుల మీదుగా మెమెంటో,శాలువలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో సచివాలయం ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## చింతలముని నల్లారెడ్డి విగ్రహ ప్రతిష్ట



విగ్రహ ప్రతిష్ఠ అనంతరం పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పురోహితులు

**సిబెళగల్,ఫిబ్రవరి3,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన సిబెళగల్‌లో వెలసిన చింతలముని నల్లారెడ్డి విగ్రహమును శుక్రవారం గ్రామ పెద్ద సి.బి.వసుంధరమ్మ ఆధ్వర్యంలో సర్పంచ్ పాండురంగన్న అధ్యక్షతన చింతలముని నల్లారెడ్డి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాన్ని పురోహితుడు ములుకుంట్ల ఆంజనేయశర్మ నిర్వహించారు.గ్రామంలోని ఆడపడుచులను వస్త్రాలతో,వడిబియ్యాలతో పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూడ చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి,తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు,మాజీ ఎంపి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డిలు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఆత్మహత్య



**అవుకు,ఫిబ్రవరి3,ప్రభాతవార్త:** అవుకు మండలంలోని సింగన పల్లె గ్రామానికి చెందిన బిరుసంటి నాగరాజు(30) అనే రైతు అప్పుల బాధ తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే నాగరాజు మూడెకరాల పొలంలో సుమారు నాలుగు సంవత్సరాల నుండి వ్యవసాయం చేస్తుండగా సరైన దిగుబడి రాకపోవడంతో దాదాపు రూ.5లక్షల అప్పు కావడంతో చేసిన అప్పులు తీర్చలేక మరియు అప్పుల బాధ తట్టుకోలేక జీవితం పై విరక్తి చెందిన గురువారం పురుగుల మందుతాగి ఆత్మహత్యాయత్నం చేశాడు.ఇది గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం బనగానపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక శుక్రవారం మృతి చెందాడు.భార్య మౌనిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ జగదీశ్వరరెడ్డి కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

## బీరలింగేశ్వర ఆలయంలో చోరీ

**హొళగుంద,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎండి హళ్లి గ్రామంలో శ్రీ బీరలింగేశ్వర స్వామి ఆలయంలో గురురాత్రి గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు ఇలా వున్నాయి. గ్రామంలోని శ్రీ బీరలింగేశ్వర స్వామి ఆలయంలో హుండీ పగలగొట్టి దాదాపు రూ.6వేల నుండి రూ.10వేలు వరకు నగదు చోరీకి గురైనట్లు గ్రామస్తులు తెలిపారు. బీరలింగేశ్వర స్వామి ఆలయ పూజారి ఉదయం దేవాలయం వచ్చి చూడగా దేవాలయ తలుపులకు వేసిన తాళాలు పగలగొట్టి తెరిచి ఉండడంతో గ్రామ పెద్దలకు సమాచారం అందించారు. గ్రామపెద్దలు ఆలయానికి చేరుకుని ఊరునడిబొడ్డున చోరీ ఎలా జరిగిందని గ్రామపెద్దలు,గ్రామస్తులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో నింధితులను త్వరలోనే పట్టుకుంటామని ఎస్ఐ అబ్దుల్ జహీర్ తెలిపారు.

## రూ.12.25 లక్షలు జగనన్న విదేశి విద్యాదీవెన కింద పంపిణి : కలెక్టరు



**నంద్యాల విద్య, ఫిబ్రవరి 3, ప్రభాతవార్తః** జగనన్న విదేశి విద్యాదీవెన పథకం కింద జిల్లాలో అర్హులైన ముగ్గురు విద్యార్థులకు రూ.12,25,400లు తల్లుల ఖాతాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి జమచేశారని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ తెలిపారు. శుక్రవారం విడియోకాన్ఫరెన్స్‌లో ఈఏడాది టాప్ 200 విదేశి యూనివర్శిటిల్లో అడ్మిషన్ పొందిన 213 మంది విద్యార్థులకు మొదటి విడత సహాయంగా రూ.19.95 కోట్ల బటన్ నొక్కి పంపిణి చేశారు. ఈసందర్బంగా కలెక్టరుమాట్లాడుతూ పేద విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించే జగనన్న విద్యాదీవెన పథకం కింద ప్రభుత ్వం సహాయం అందిస్తుందన్నారు. జిల్లాలో ఈపథకం ద్వారా ఖజకిస్తాన్ అల్ ఫరాభి నేషనల్ యూనివర్శిటిలో ఎంబిబిఎస్ చదువుతున్న విద్యార్థి ఎస్ ఎ రహమాన్‌కు రూ.3,00,200లు, షెక్ అజుమ్ జునైదా విద్యార్థికి రూ.3,00,200లు యూనైటెడ్ స్టేట్స్‌లోని ప్యూర్‌డ్యూ యూనివర్శిటి వెస్ట్ లేఫాయట్టిలో కెమికల్ ఇంజనీరింగ్ చదువుతున్న పోచా చైతన్యకుమార్‌రెడ్డికి రూ.6.25 లక్షలు తల్లుల ఖాతాలకు జమ చేశారు. ఉన్నత విద్య పేద విద్యార్థులకు దూరం కాకూడదన్న ఉద్దేశ్యంతో జగనన్న విదేశి విద్యాదీవెన పథకం ఆర్థిక సాయాన్ని అందిస్తున్నామన్నారు. విద్యా, వైద్యరంగానికి పెద్దపీట వేసి పేద విద్యార్థులకు సహాయం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇసాక్ బాష, సాంఘీక సంక్షేమ శాఖ డిడి చింతామణి, బిసి సంక్షేమశాఖ అధికారి లక్ష్మీదేవి, గిరిజన సంక్షేమశాఖ అధికారి ఉశేనయ్య, మైనార్టీ సంక్షేమశాఖాధికారి మహబూబ్ బాష, వివిధశాఖల అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎంపిపి,అధికారులు మధ్య లోపించిన సమన్వయం

**ఒకరిపై ఒకరు ఫిర్యాదు- విచారణ చేపట్టిన సిఈఓ**



జూపాడుబంగ్లా, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

జూపాడుబంగ్లా మండల పరిషత్ అధికారులు, ఎంపిపి సువర్ణమ్మల మధ్య సమస్వయం లోపించడంతో ఒకరిపై ఒకరు జిల్లా పరిషత్ సిఈఓ నాసరరెడ్డికి ఫిర్యాదు చేయడంతో ఆయన శుక్రవారం విచారణ చేసేందుకు ఎంపిడిఓ కార్యాలయానికి చేరుకున్నారు. సిఈఓ కార్యాలయంలోకి అడుగుపెడుతుండగానే ఎంపిపి గదిలో నుండి గట్టిగట్టిగా అరుపు వినపడడంతో ఆయన అసహనం వ్యక్తం చేశారు. జనరల్ ఫండ్సు,15 ఆర్థిక సంఘం నిధుల వినియోగంపై తమకు అధికారులు సమాచారం ఇవ్వడం లేదని ఎపిపి సువర్ణమ్మ సిఈఓకు ఫిర్యాదు చేశారు. మండలానికి మంజూరైన 15 వ ఆర్థిక సంఘం నిధుల వినియోగంపై ఎంపిడిఓ మంజులావాణి సిఈఓకు వివరించారు. అబివ ృద్ధి పనులు చేసేందుకు తీర్మానాలు చేశారా అని ఎంపిపిని సిఈఓ అడిగారు. దీంతో ఆమె తీర్మానాలు చేశారని ఎంపిపి చెప్పడంతో,అందులో సమస్య ఎముందని సిఈఓ అన్నారు. ఎంపిపి ఫిర్యాదు చేసిన సమస్యలన్నిటిపై సిఈఓ సమయస్ఫూర్తితో ఆమెకు సమాధానం చెప్పారు. జిల్లా పరిషత్‌కు నిధుల మంజూరు కోసం ఎంపిపి ప్రతిపాదనలు పంపితే మంజూరు చేసేది లేదన్నారు. ప్రభుత్వం నుండి జనాభా ప్రతిపాదికన నిధులు మంజూరు అవుతాయన్నారు .జిల్లా పరిషత్ నుండి జెడిపిటిసీలకు మంజూరు చేసిన నిధులపై ఎంపిపిలకు ఎలాంటి అధికారం లేదన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మండల పరిషత్ సాధారణ నిధులు, 15 వ ఆర్థిక సంఘం నిధుల వినియోగానికి సభ్యుల తీర్మానం ఖచ్చితంగా వుండాలన్నారు. ఎంపిపి ప్రవేశ పెట్టిన తీర్మాణం వీగిపోతే తదుపరి పరినామాలు తీవ్రంగా వుంటాయని హెచ్చరించారు. మండల సర్వ సభ్యసమావేశంలో తీర్మానించిన వాటికే నిధులు ఖర్చు చేయాల్సి వుందన్నారు. కార్యాలయానికి అవసరమైన బిల్లులకు ఎంపిపి అనుమతి ఇవ్వకపోతే నేరుగా తామే చెల్లించడం జరుగుతుందన్నారు. సాధారణ నిధుల నుండే కోర్టు కేసులకు ఖచ్చితంగా చెల్లించాల్సి వుంటుందన్నారు. జెడ్పీటిసీ, ఎంపిటిసీ సభ్యులు మండల గ్రాంట్స్ అడిగితే వారికి తప్పకుండా సమాచారం ఇవ్వాలని ఎంపిడిఓను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిఈఓ సుబ్బారెడ్డి, జెడ్పీటిసీ పోచా జగదీశ్వరరెడ్డి, మండల ఉపాధక్ష్యులు ఎంపిపి క ృష్ణారెడ్డి, సర్పంచ్ నాగార్జున రెడ్డి, ఎఈలు బషీర్, నాగేంద్ర, శ్రీనాథ్, సూరిండెంట్ జ్యోతి, నాయకులు సుధాకర్, తిరుమలేశ్వరరెడ్డి, తరుణ్‌కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

**నంద్యాల రూరల్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్తః** నంద్యాల మండల పరిషత్తు కార్యాలయంలో శనివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎండీఓ భాస్కర్ తెలిపారు. మండల అధ్యక్షులు శెట్టి ప్రభాకర్ అధ్యక్షతన ఉదయం 10-30గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈసమావేశంలో జడ్పీటీసీ సభ్యులు, కో ఆప్టేడ్ సభ్యులు, సర్పంచులతో పాటు ఆయాశాఖల అధికారులు పాల్గొంటారన్నారు. అజెండాలో పొందుపర్చిన విద్య, మధ్యాహ్న భోజనం, వైద్యం, ఆరోగ ్యం, రెవిన్యూ, హౌసింగ్, గ్రామీణ నీటిసరఫరా, వెలుగు, జాతీయ ఉపాధిహామీ తదితర శాఖలతో జరుగుతున ్న అభివృద్ధి పనులపై సమావేశంలో సమీక్షించనున్నట్లు తెలిపారు. కావున సంబంధిత అదికారులు సమగ్ర నివేదికతో సమావేశానికి హాజరు కావాలని ఎండీఓ భాస్కర్ కోరారు.

## యర్రగుంట్ల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**నంద్యాల, ఫిబ్రవరి 3, ప్రభాతవార్తః** శిరివెళ్ల మండలం యర్రగుంట్ల వద్ద శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. గ్రామంలోని విమల పాఠశాల వద్ద బైక్‌పై వెళ్తున్న ఇద్దరు యువకులు డివైడర్‌ను ఢీకొట్టడంతో అదుపుతప్పి కిందపడ్డారు. యువకులకు తీవ్ర గాయాలు కావడంతో ప్రాణాపాయస్థితిలో ఉన్నారు. వారిని చికిత్స నిమిత్తం నంద్యాల సర్వజన ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసునమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## నంద్యాల పోలీసుల వారి విజ్ఞప్తి

**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్తః** ఏవరో గుర్తుతెలియని వ ్యక్తులు మోటార్ సైకిళ్ళను నంద్యాల చుట్టుపక్కల ఏరియా ప్రాంతంలో వదిలిపెట్టారని వాటిని గుర్తించినట్లు తాలూక ఎస్ఐ నాగరాజు తెలిపారు. సదరు మోటార్ సైకిళ్ళ కొరకు ఆ యజమానులు దృవపత్రాలు, డ్యాక్యుమెంట్లు తీసుకొని నంద్యాల అర్బన్ పిఎస్ నందు సం ప్రదించాలని తెలిపారు.

## గర్భగుడి శిలద్వారాలకు ప్రత్యేక పూజలు



**హొళగుంద,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త :** మండల పరిధిలోని వందవాగిలి గ్రామంలో నూతన బసవన్న శిల ఆలయం నిర్మాణ పనులకు శిరుగుప్ప పూజారి(తాత) రాజశేఖర్ ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం గర్భగుడి శిలద్వారాలకు ప్రత్యేక పూజలు చేసి ప్రతిష్టించారు. బసవన్న నూతన శిలా కట్టడాల నిర్మాణ పనులు పూర్తి చేయాలని,భక్తులు,ప్రజలు,ఆధ్యాత్మిక దైవచింతనతో ఉండాలని శిరుగుప్ప పూజారి రాజశేఖర్ ఉపదేశించారు. ఈ కార్యక్రమంలో భక్తులు,ప్రజలు,వాల్మీకి సంఘం పెద్దలు,యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బస్టాండ్ సమీపాన చోరీ



**పత్తికొండ,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త :** పట్టణంలోని ఆర్టీసి బస్టాండ్ సమీపాన శుక్రవారం మద్యాహ్నం 1గంట సమయంలో ఓ వ్యక్తి జేబులో రూ.2వేల పర్స్ పోవడం జరిగింది. అలాగే హోసూరుకు చెందిన అమ్మాయి జొలాపురం పోవడానికి ఆర్టీసి బస్టాండ్ దగ్గర బస్సు అడగడానికి వెళ్లడం జరిగింది. అంతలోపు బ్యాగ్ ఓపెన్ చేసి కమ్మలు, జిమ్కీలు,చుట్లు బ్యాగ్ఓపెన్ చేసి ఎత్తుకెళ్లడం జరిగింది. ఆర్టీసి వారికి కంప్లైంట్ చేయడం జరిగింది. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో నింధితులను పట్టుకుంటామని తెలిపారు.

## శివరాత్రి మహోత్సవాలపై ఆరోగ్య సిబ్బందితో సమీక్షా సమావేశం



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున ్న డీఎంహెచ్ఓ వెంకటరమణ

**నంద్యాల రూరల్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్తః** శ్రీశైలం జరిగే శివరాత్రి మహోత ్సవాలపై శుక్రవారం జిల్లా వైద్యాధికారి డా.ఆర్.వెంకటరమణ వైద్యఆరోగ్య సిబ్బందితో సమావేశం శుక్రవారం నిర్వహించారు. సమావేశంలో డా.వెంకటరమణ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య ఆరోగ ్య పరంగా ప్రథమ చికిత్స కేంద్రాలు, మందులను, వైద్యసిబ్బందిని ఏ ర్పాటు చేయాలని ఆదేశించారు. ఏర్పాట్లల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పాదాదారుల వద్ద 14పాయింట్లను, 2షిఫ్ట్‌లకు గాను ఇద్దరు ఎంఎల్‌హెచ్‌పీలు, ఇద్దరు ఏఎన్ఎంలతో పాటు నల్గురు ఆశా వర్కర్లు ఉంటారని తెలిపారు. స్వామి వారి వద్ద 10పాయింట్లకు మూడు షిఫ్టులకు వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బందిని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

## ఎరువుల దుకాణం ప్రారంభోత్సవం



**దేవనకొండ,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త :** మండల పరిధిలోని కరివేముల గ్రామంలో డీలర్ రామకృష్ణ శ్రీ ఆంజనేయ ట్రేడర్స్ నూతన ఎరువుల దుకాణాన్ని శుక్రవారం జడ్‌పిటిసి కిట్టు,వైసిపి మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జునలు ప్రారంబోత్సవం చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన ధరల ప్రకారం ఎరువులు అమ్మాలన్నారు. గ్రామంలోనే ఎరువుల దుకాణం పెట్టడం రైతులకు ఎంతో ఉపయోగకరమన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఎల్‌కె శ్రీనివాసులు,వీరేష్,రాజశేఖర్‌లు పాల్గొనా న్నరు.

## మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి



కౌన్సిలింగ్ ఇస్తున్న సిఐ

**మంత్రాలయం,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త:**ఈ నెల 11వ తారీఖున ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కేసులు ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలని సిఐ శ్రీనివాసులు అన్నారు.శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో వివిధ కేసులలో ఉన్నవారికి కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌లలో కేసులు ఉండడం వలన మానసిక ప్రశాంతత కరువవుతుందని చెప్పారు.కేసులలో రాజీకి వచ్చినంత మాత్రాన ఓడిపోయినట్లు కాదని పేర్కొన్నారు.కాబట్టి ఈ మెగా లోక్ అదాలత్‌లో కేసులు మాఫీ చేసుకొని ప్రశాంతంగా జీవించాలని కోరారు.వీరివెంట ఎస్ఐ వేణుగోపాల్‌రాజులు ఉన్నారు.

## నూతన సచివాలయ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



సచివాలయం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**ఆత్మకూరు,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త:** ఆత్మకూరు మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని శుక్రవారం శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటి వద్ద మూడున్నర ఏళ్ళుగా సంక్షేమ పథకాల ద్వారా వారు ఎంత లబ్ధిపొందింది వారికి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం కులమతాలకు, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు ఇచ్చిన ఘనత, 1వ తేదీన వాలెంటరీ వ్యవస్థ ద్వారా తెల్లవారక ముందే పించన్ డబ్బులు ఇస్తున్న ఘనత సి.యం.వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, స్థానిక వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సరైన సౌకర్యాలు కల్పించినప్పుడే మంచి గుర్తింపు

:-వైసిపి యువజన నాయకులు వై.ప్రదీప్‌రెడ్డి



**మంత్రాలయం,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త:** విద్యాసంస్థల్లో గాని,గురుకులాల్లో గాని విద్యార్థులకు సరైన సౌకర్యాలు కల్పించినప్పుడే ఆ సంస్థలకు మంచి గుర్తింపు లభిస్తుందని వైసిపి రాష్ట్ర యువజన నాయకులు వై.ప్రదీప్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలోని ఎమ్మిగనూరు రోడ్డులో ఉన్న నూతన రవీంద్ర గ్లోబల్ గురుకులంను ప్రారంభించారు.ముందుగా ప్రదీప్‌రెడ్డికి విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు.శ్రీ రాఘవేంద్రస్వామి చిత్రపటానికి పూలమాల వేసి,జ్యోతి ప్రజ్వలన చేసి,రిబ్బన్ కత్తిరించి ఈ గురుకులంను ప్రారంభించారు.నూతనంగా ఏర్పాటు చేసిన వసతి గృహంను పరిశీలించారు.3వ తరగతి నుండి 10వ తరగతి వరకు గురుకులం ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు.అయితే ఈ గురుకులంలో విద్యార్థులకు మౌళిక వసతులు కల్పించాలని కోరారు.అనంతరం కరస్పాండెంట్ గంగాధర్‌రెడ్డి,రాఘవేంద్రలు ప్రదీప్‌రెడ్డికి దుశాళువా,పూల మాల వేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి,లక్ష్మీనారాయణరెడ్డి,కాంతరెడ్డి, సర్పంచ్ భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా చెన్నకేశవ స్వామి కళ్యాణోత్సవం

**దేవనకొండ,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త :** మండల పరిధిలోని కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్టులో వెలసిన శ్రీ కౌలుట్ల చెన్నకేశవస్వామి కళ్యాణోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయాన్నే స్వామి వారికి అభిషేకాలు,హోమాలు,మహామంగళారతితో పాటు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ హనుమంతరెడ్డిల ఆధ్వర్యంలో విచ్చేసిన భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు. చైర్మన్ హనుమంతరెడ్డి,చంద్రకళ దంపతులు,తువ్వదొడ్డి ప్రేమనాథరెడ్డి దంపతులు కళ్యాణం నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండ పత్తికొండ సిఐ రామకృష్ణారెడ్డి,ఎస్ఐ భూపాలుడు ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు. పూజారులు విద్యాధర్,మురళీ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి పనుల్లో అవినీతి భాగోతం

# మొక్కుబడిగా సాగిన ప్రజావేధిక..!

**జూపాడుబంగ్లా, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులపై శుక్రవారం స్థానిక వైకేపి కార్యాలయం వద్ద జరిగిన సామాజిక బహిరంగ ప్రజా వేదిక మొక్కుబడిగా సాగింది. ఏప్రిల్ 2021 నుండి మార్చి 2022 సంవత్సరానికి సంబందించి మండలంలోని 12 గ్రామపంచాయితీల్లో రూ. 7,66,08,315లు వ్యయంతో పనులు జరగ్గా అందులో గ్రామాల్లో తనిఖీ నిర్వహించి గ్రామ సభలు నిర్వహించిన అనంతరం మండలస్థాయిలో జరిగిన సామాజిక ప్రజావేదికలో రూ.9,28,183లు అక్రమాలకు పాల్పడినట్లు పిడీ రామచంద్రారెడ్డి నివేదికల ద్వారా తెలిపారు. ఇందులో పంచాయితీ రాజ్‌కు సంబందించి 8,37,970లు, ఉపాది ద్వారా రూ 90,213లు, గుర్తించడం జరిగిందన్నారు. 80.బన్నూరులోని పంచాయితీ ద్వారా రూ,2,51,206 లు,జూపాడుబంగ్లాలో రూ.2,50,958లు, తూడిచెర్లలో రూ.3,35,806లు అవినీతి జరిగినట్లు పిడి తెలిపారు. అదే విధంగా ఉపాది పనుల్లో 80 బన్నూరులో రూ.1626 లు, తాటిపాడులో రూ.1423 లు, తూడిచెర్లలో రూ. 42,961 లు, లింగాపురంలో రూ.726లు, మండ్లెంలో రూ.2015 లు, తర్తూరులో రూ.289 లు, జూపాడుబంగ్లాలో రూ.1200లు, తంగడంచలో రూ.21,773 లు, పారుమంచాల్లో రూ.348లు ,భాస్కారాపురం లో రూ.17,852 లు అక్రమాలు జరిగినట్లు పిడీ వెల్లడించారు. ఈ సందర్భగా పిడి మట్లాడుతూ నిధులు రాబట్టడంతోపాటు బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఉపాధి హామీ పథకం పనుల పై గురువారం తాటిపాడు సచివాలయ ఆవణలో జరిగిన గ్రామ సభలో సామాజిక తనికీ బృందానికి సర్పంచ్ వంగల లక్ష్మిదేవమ్మ పంటకాల్వలో పూడికతీత పనుల వర్కు ఐడి నెంబర్ 70487 లో పనులు చేయకుండానే నిధులు స్వాహా చేశారని లిఖిత పూర్వకంగా ఇచ్చిన ఫిర్యాదుపై ప్రజావేదికలో చర్చకు రావడంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. ఇరువర్గాల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకోవడంతో పోలీసులు సమయస్ఫూర్తితో వ్యవహరించి ఇరువర్గాల వారిని శాంతింపచేశారు. దీంతో అధికారులు అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

**ప్రజావేధిక నిర్వహణపై అనుమానాలు :** మండలంలోని 12 గ్రామ పంచాయతీలపై 10.30 గంటలకు ప్రారంభమైన ప్రజావేధిక సభ మధ్యాహ్నం 1.30 గంటలకు ముగించి చేతులు దులుపుకున్నారు. ఏ పంచాయితీకి సంబందించి కూడా సమగ్రంగా తనికీ చేసిన సందర్భాలు లేవు. ఒక్క సంవత్సర కాలంలో సూమారు 8 కోట్ల రూపాయాల పనులు జరిగితే కేవలం డిఆర్‌పిలు ఇచ్చిన నివేధిక ఒక రకంగా ఉంటే ఇక్కడ అవినీతి చేసిన సంగతి చూస్తే 'కొండను తవ్వి ఎలుకను పట్టిన' చందాగా ఉందని ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.తాటిపాడు గ్రామంలో జరిగిన 12 పనుల వద్ద వివరాలు తెలిపే బోర్డులు ఏర్పాటు చేయకుండా రూ.14,150లు స్వాహా చేశారని డిఆర్‌పి వెల్లడించారు. అయితే ప్రజావేదికలో అధికారులు మాత్రం 1423 రూపాయలు మాత్రమే రికవరీకి ఆదేశించడం ఇందుకు నిదర్శనంగా చెప్పవచ్చు. తరిగోపుల, పోతులపాడు గ్రామాల్లో ఎలాంటి అక్రమాలు జరగనట్లు, తర్తూరులో రూ.289లు, పారుమంచాల్లో రూ348 లు మాత్రమే అక్రమాలకు పాల్పడినట్లు రాయడంతో దీని వెనుక పెద్ద ఎత్తున చేతులు మారినట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో విచారణకు వెళ్లిన సామాజిక తనికీ బృందానికి కొంతమంది ముడిపులు ముట్టజెప్పినట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో మానిటరింగ్ మేనేజ్‌మెంట్ అండ్ డెవలఫ్‌మెంట్ ఎవల్యూఫేన్ అధికారి బాష్కరనాయుడు, ఏపిడి అన్వర్‌భేగం, ఎంపిడిఓలు మంజులా వాణి, శోబారాణి, జెడ్పీటిసీ జగదీశ్వరరెడ్డి, ఎంపిపి సువర్ణమ్మ, ఎఈలు బషీర్, నాగేంద్ర, జిల్లా విజిలెన్సు అధికారి, పక్కీరప్ప,ఎపిఓ గౌరీబాయి, ఎస్ఐలు వెంకట సుబ్బయ్య,ఎస్ఆర్‌పి నాగార్జున, కార్యదర్శులు, డిఆర్‌పిల్డు, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డ్వామా పిడి రామచంద్రారెడ్డి

## గడప గడపకు మన ప్రభుత్వం



కరపత్రాలను ప్రజలకు అందిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

**కల్లూరు,ఫిబ్రవరి3,ప్రభాతవార్త:** కల్లూరు మండలంలోని 91వ సచివాలయం 35వ వార్డులోని మాదిరాజునగర్‌లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి హాజరయ్యారు.వీరితోపాటు పలువురు కార్పొరేటర్లు,వైఎస్సార్‌సీపీ నాయకులు,సచివాలయ సిబ్బంది,వలంటీర్లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రతి గడపకు తిరుగుతూ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ప్రతి పథకం గురించి వివరిస్తూ అలాగే ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హత కలిగిన ప్రతిఒక్కరికి అందేలా చూడాలని సంబంధించిన సచివాలయ సిబ్బందిని ఆదేశించారు.అలాగే ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సాపూరి మాధురి మాట్లాడుతూ వార్డులోని ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే తమకు తెలియపరచాలని అలాగే ఇప్పటిదాకా చిన్న చిన్న సమస్యలు కాలువలు మరియు సీసీ రోడ్లు,వీధిలైట్లు ఇవన్నీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరిస్తామని ఆమె తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుకా,జయసాయి బిల్డర్స్ అధినేత వీరయ్య,32వ వార్డు కార్పొరేటర్ సాన శ్రీనివాసులు,దండు లక్ష్మికాంతరెడ్డి,శివారెడ్డి,మంచాల సుధాకర్‌రెడ్డి,కేశవ్,రమణ,గౌడ్,వర్మ, సత్యం,ఇంకా నియోజకవర్గంలోని పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి జయరాం సహకారంతో ఆలూరు మండల అభివృద్ధికి కృషి చేస్తా..



ఎంపిపి రంగమ్మను సన్మానిస్తున్న మంత్రి సోదరులు, అధికారులు

**ఆలూరు,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త :** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం,వారి సోదరులు గుమ్మనూరు శ్రీనివాసులు,గుమ్మనూరు నారాయణస్వామిల సహకారంతో ఆలూరు మండల అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపిపి జట్టెప్పగారి రంగమ్మ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎన్నికల ప్రత్యేక అధికారి శాంతన్న ఆధ్వర్యంలో మంలంలోని 14మంది ఎంపిటిసిలు మెజార్టీ సభ్యులు చేతులెత్తి ఎంపిటిసి రంగమ్మను ఎంపిపిగా బలపరిచారు. నూతనంగా నియామకమైన ఎంపిపి రంగమ్మ చేత ఎన్నికల అధికారి,ఎంపిడిఓ అల్లాబకాష్ ప్రమాణస్వీకారం చేయించారు. నూతనంగా ఎంపిపిగా ఎన్నికైన రంగమ్మను మంత్రి సోదరులు గుమ్మనూరు శ్రీనివాసులు, గుమ్మనూరు నారాయణస్వామి,జడ్‌పిటిసి ఏరూరు శేఖర్,వైకాపా సీనియర్ నాయకులు కమ్మరచేడు మల్లికార్జునరెడ్డి,మాజీ మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ చిన్న ఈరన్న,మాజీ ఎంపిపి కురువ శ్రీరాములు,వైస్ ఎంపిపి నాగవేణి,మండల కన్వీనర్ వీరేష్,నాయకులు దీపక్,శ్రీధర్‌రెడ్డి,వీరభద్రరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి,సోమేశ్వరరెడ్డిలు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయం నందు బస్టాండ్ వరకు ఊరేగింపుగా బయలుదేరి భారతరత్న,రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఎంపిపిగా రంగమ్మ ఎన్నిక కావడంతో బంధువులు,స్నేహితులు,మాలమహానాడు నాయకులు పెద్దసంఖ్యలో తరలివచ్చి ఎంపిపిని శాలువా,పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తనయుడు జట్టెప్పగారి వీరేష్,ఎల్లార్తి ఎస్‌కె గిరి, కురుకుంద గోపాల్,హొళగుంద మాలమహానాడు నాయకులు గాదిలింగ,పెద్ద గోనెహాలు ఉపసర్పంచ్ వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబానికి ఫథకాలు అందేలా చెయ్యండి



సమావేశంలో మాట్లాడుచున్న పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ

**క్రిష్ణగిరి,ఫిభ్రవరి3,ప్రభాతవార్త :** ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా చెయ్యాలని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీ దేవమ్మ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన క్రిష్ణగిరి మండల పరిషత్ కార్యలయం ఆవరణంలో వాలంటీర్లు,సచివాలయ కన్వీనర్లు,గృహసా రదులకు సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జెడ్.పి.టి.సి కె.యి సుభాషిణి,యం.పి.పి కంగాటి వెంకటరామిరెడ్డితో కలిసి యం.ఎల్.ఏ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రతి కుటుంబానికి చేరేలా చెయ్యాలన్నారు. లబ్ధిచేకూరని కుటుంబాలను గుర్తించి వారికి పథకాలు అందేలా మీరు చెయ్యాలన్నారు.వచ్చే ఎన్నికల్లో వైసీపీ పార్టి గెలువడానికి మీరందరు కష్టపడి పనిచేసి ప్రతి కుటుంబాన్ని చేరువ చెయ్యాలన్నారు.మీరు కష్టపడి పనిచేస్తే మరో 30సంవత్సరాలు మనమే అధికారంలో ఉంటామన్నారు. పార్టీలకు అతీతంగా అర్హత కలిగిన ప్రతి వారికి సంక్షేమ ఫలాలు అందేలా చేరా లన్నారు.పార్టికి ప్రజలకు వారధిగా పనిచేయాలన్నారు.గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడా చూడాలన్నారు.గత ప్రభుత్వంలో జరిగిన పనులు,మనం చేసిన పనులు ప్రజలకు వివ రించాలన్నారు.వచ్చే ఎన్నికల్లో మన ప్రభుత్వంను మీరు ఆదరిస్తే ఇంతకు మించి అభివృద్ధి ఫలాలను అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఆర్.బి వెంకటరాముడు,ప త్తికొండ మార్కెట్‌యార్డు వై.యస్ ఛైర్మన్ కటారుకొండ మాధవరావు,సంగాల గిడ్డయ్య,అమకతాడు బాలు,రామకృష్ణాపురం సుభాశు,క్రిష్ణగిరి నారయణ,జయరామిరెడ్డి,చుంచు ఎర్రగుడి భీమిరెడ్డి,పార్టినాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలోకి చేరిక



ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైసీపీలో చేరుతున్న బందార్లపల్లె గ్రామస్తులు

**బనగానపల్లె,ఫిబ్రవరి3,ప్రభాతవార్త:** బనగానపల్లె నియోజకవర్గం కొలిమిగుండ్ల మండలం బందార్లపల్లె గ్రామానికి చెందిన 22ముస్లిం మైనార్టీ కుటుంబాలు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ పార్టీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు.శుక్రవారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహంలో బందార్లపల్లె గ్రామానికి చెందిన ఉసేన్‌పీరా,గౌస్ మొహిద్దీన్,మహమ్మద్ ఉసేన్,బాషా,హాజీవలి,డిష్ వలి,ఉసేన్‌వలి,షేక్షావలి,నంద్యాల బాషా,బుడెన్‌సా,మస్తాన్‌వలి,ఉసేన్‌సా,రెడ్డిపల్లె బాషా,ఖాసీం,జాకీర్,గోరుమానుపల్లె మహమ్మద్,వలి,నబీరసూల్,అహమ్మద్‌సా,బాసు,ఆటో నూర్‌బాషా,రజాక్‌లు టీడీపీని వీడి వైసీపీలో చేరిన సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించి వైసీపీ కండువా కప్పారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ బందార్లపల్లె గ్రామానికి చెందిన 22 ముస్లిం మైనార్టీ కుటుంబాలు టీడీపీని వీడి వైసీపీలో చేరడం జరిగిందని వారందరికి కూడా వైసీపీలో సముచిత స్థానం కల్పిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.గ్రామంలో ముస్లిం మైనార్టీలకు స్మశానానికి సంబంధించి స్థల సేకరణ జరిగిందని అలాగే ముస్లిం మైనార్టీలకు రంజాన్,బక్రీద్ ముఖ్య పండుగలలో ప్రత్యేక ప్రార్థనలు చేసుకోవడానికి ఈద్గాలు కావాలని కోరడం జరిగిందని వాటిని కూడా ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు.గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలన్నదే తన ఆకాంక్ష అని అందులో భాగంగానే ప్రతి గ్రామంలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేయడానికి తన వంతు కృషి చేస్తున్నానని ఆయన పేర్కొన్నారు.రాజకీయాలకు అతీతంగా గ్రామాలు అభివృద్ధి చెందాలన్న,పార్టీలకు,కులాలకు,మతాలకు అతీతంగా ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలన్న మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకోవాలని ఆయన తెలిపారు.2024 ఎన్నికల్లో వైసీపీకి పట్టం కట్టాలని అలాగే బనగానపల్లె నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా తానే పోటీ చేస్తున్నానని తనకు ఈ గ్రామంలో వైసీపీ నాయకులు అందరు సమిష్టి కృషితో అత్యధిక మెజార్టీని తీసుకురావాలని ఆయన కోరారు.టీడీపీని వీడి వైసీపీలో చేరిన వారందరికి తన వంతు సహాయ సహకారాలు అందించడమే కాకుండా ఆ కుటుంబాలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బందార్లపల్లె గ్రామ వైసీపీ నాయకులు యాతం వెంకట శివరామిరెడ్డి,యాతం వీరగోపాల్‌రెడ్డి,దేవేంద్రారెడ్డి,మక్కల వెంకటరాముడు,ఉయ్యాల మనోహర్‌రెడ్డి,పెద్ద కృష్ణ,మల్లికార్జున,రాజ దేరంగుల తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన సిఐ కె మోహన్ రెడ్డి....



**కర్నూలు క్రైమ్,ఫిబ్రవరి,03,ప్రభాతవార్త ః–** ఎమ్మిగనూరు రూరల్ పోలీసుస్టేషన్ నూతన సిఐ కె మోహన్ రెడ్డి భాద్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ని సిఐ కె మోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.అయన 2007 బ్యాచ్ ఎస్సైగా పోలీసు విధులలో చేరారు.కడప జిల్లా ముద్దనూరు పోలీసుస్టేషన్ నుండి కర్నూలు జిల్లాకు బదిలీ పై వచ్చారు.

## పోలీస్ సమస్యల పరిష్కరమే దేయం : ఎస్పీ

**కర్నూలు క్రైమ్,ఫిబ్రవరి,03,ప్రభాతవార్త ః–** పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కోరకు శుక్రవారం కర్నూలు జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు గ్రీవియన్స్ డే నిర్వహించారు.జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లు ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలసు సిబ్బంది మొత్తం 27 మంది స్పౌష్ చిల్డ్రన్ మెడికల్ సమస్యలు మరియు రిక్వేస్ట్ బదిలీల గురించి జిల్లా ఎస్పీ గారికి స్వయంగా విన్నవించుకున్నారు.జిల్లా సిబ్బంది సమస్యలను విని వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతామని సిబ్బందికి భరోసా కల్పించారు.సిబ్బదికి యొక్క ఫిర్యాదుల సమస్యలను పరిష్కరించాలని సంబంధిత జిల్లా పోలీసు కార్యాలయ అధికారులును ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిపిఓ ఏఓ సురేష్ బాబు స్పెషల్ బ్రాంచ్ సిఐ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధికారంలో

# ఉంటేనే అభివృద్ధి ఫలాలు....

### కర్నూలు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఎం సుధాకర్ బాబు.....



**కర్నూలు క్రైమ్,ఫిబ్రవరి,03,ప్రభాతవార్త ః–** రాష్ట్రంలో గాని దేశంలో గాని తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండాల్సిన దుస్థితి ఏర్పడుతుందని కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు యం సుధాకర్ బాబు స్పష్టం చేశారు.శుక్రవారం కళా వెంక్రటావు భవనంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆంధ్రప్రదేశ్‌కు ప్రయోజనం చేకూర్చులేదని ప్రత్యేక హోదా ప్రస్తావన చేయలేదని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్యాకేజీ ప్రస్తావన చేయలేదని ఆయన విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ స్వతంత్రపార్టీ అని కులం మతం భేదం లేకుండా అందరూ సమానమనే భావనతో పాలన సాగిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏ హామీ ఇచ్చిన అది నెరవేరుస్తుందని ప్రస్తుత ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ అట్టడుగు వర్గాలను అణిచివేస్తూ పాలన సాగించడం ఆయన తెలిపారు.జగన్ మోహన్ రెడ్డి చంద్రబాబు నాయుడు ఇద్దరు ఇద్దరు మోడి మాటలకు సలాం గులాం అంటూ వ్యవహరిస్తున్నారని ప్రశ్నించే తత్వాన్ని పోరాటం చేసే తత్వం నానాటికి వారిలో సన్నగిల్లుతుందని ఆయన విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో దళిత ఎమ్మెల్యేల ఏ నియోజకవర్గానికి ఇన్చార్జిలకు నియమించలేదని కానీ జగన్ ప్రభుత్వంలో గానీ చంద్రబాబు ప్రభుత్వంలో గానీ ఎస్సీ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాలకు ఇన్చిర్జిలుగా అగ్ర కులం వారిని నియమించడం ఏంటని ఆయన ప్రశ్నించారు.జిల్లా ప్రధాన కార్యదరి కొత్తూరు సత్యనారాయణ గుప్త మాట్లాడుతూ గరీబ్ హటావో దేశ్‌కు బచావో ఆనాడు ఇందిరమ్మ పిలుపుతో దేశంలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయన్నారు.పదవుల కోసం ఏనాడు కూడా కాంగ్రెస్ పార్టీ అధినేతలు పాకులాడదని దేశ సమైక్యత కోసం అభివృద్ధి కోసం చివరికి ప్రాణాలు అర్పించుకున్న పార్టీ అది కాంగ్రెస్ పార్టీ ఒకటే అన్నారు.ఎంతో మంది నాయకులు పాదయాత్రలు కేవలం వారి పార్టీ అధికారంలో వచ్చేందుకు ప్రయత్నాలు చేస్తాయి కానీ కాంగ్రెస్ పార్టీ చేసే పాదయాత్రలు దేశ అభ్యున్నతి కోసం దేశ ఐక్యత కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం దృష్టి సారిస్తుందని అన్నారు.హస్తం గుర్తుకు ఓటు వేయకపోవడం వల్లే రాష్ట్రం దేశం అభివృద్ధికి ఆమడ దూరంగా ఉందని ఆయన తెలిపారు.కర్నూలు ఎసీ్స సెల్ చైర్మన్ గా బజారన్ననూ నియమిస్తూ ఉత్తర్వుల లేఖను జారీ చేశారు.సమావేశాని కి ముందు స్థానిక పాత బస్టాండ్ నందలి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి దామోదరం సంజీవయ్య కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి జిల్లా పార్టీ కార్యాలయంలో వరకు ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు నగర కాంగ్రెస్ అధ్యక్షులు జాన్ విల్సన్ సత్యనారాయణ గుప్త బీసి సెల్ చైర్మన్ న్యాయవాధి మద్దిలేటి ముస్లిం మైనార్టీ సిటి అధ్యక్షులు ఖాజా హూస్సేన్ ఎల్లమ్మ కరుణమ్మ ప్రభావతి అరుణ పలువురు నాయకులు కార్యకర్తలు తదతరులు పాల్గోన్నారు.

## అక్రమ మద్యం రవాణా చేస్తే కఠిన చర్యలు



**హొళగుంద,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త :** అక్రమ కర్ణాటక మద్యం రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ అబ్దుల్ జహీర్ అన్నారు. శుక్రవారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీల్లో అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యంను పట్టుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాల తనిఖీ చేస్తుండగా కర్ణాటక రాష్ట్రం అలబనూరు గ్రామానికి చెందిన నరసింహ,రేవన్న అనే ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై మూడుబాక్సుల్లో కర్ణాటక మద్యం (90ఎంఎల్ టెట్రా ప్యాకెట్లు) మొత్తం 288ప్యాకెట్లను ఆంధ్రాకు తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకుని నింధితులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ చంద్రశేఖర్ ఇతర సిబ్బంది ఉన్నారు.

## జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవడమే వైకాపా ధ్యేయం



**గూడూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త ః** రాష్ట్రంలో వచ్చే ఎన్నికలల్లో 175 స్థానాలను సాధించి మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవడమే తమ ధ్యేయమని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ అన్నారు. శుక్రవారం స్థానిక వాసవీ కళ్యాణ మండపంలో గూడూరు సచివాలయ కన్వీనర్లతో పాటు గృహ సారథులతో సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశానికి కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ ముఖ్యఅతిథిగా హజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు కోడుమూరులో నిర్వహించిన సభల్లో చివరి సారీగా టీడీపీకి ఓట్లు వేయాలని అర్థించడంతోనే రాష్ట్రంలో టీడీపీ ఇక గల్లంతు అయినట్లే అని అన్నారు. వచ్చే ఎన్నికలల్లో వైకాపా కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి వైకాపా ప్రభుత్వంను ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను పరిష్కరించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దిక్కిందన్నారు. భారతదేశం అంతా ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తుంటే ప్రతి పక్షాలు తమ పార్టీపై చేస్తున్న విషపు ప్రచారాలను వచ్చే ఎన్నికలల్లో జనం తిప్పికొడతారన్నారు. ఈ కా ర్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ జులపాల వెంకటేశ్వర్లు, వైఎస్ చైర్మన్లు అస్లాం,లక్ష్మన్న,సచివాలయ పట్టణ కన్వీనర్ ఎల్.వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ మహేశ్వరరెడ్డి,వైకాపా నాయకులు ఎల్లారెడ్డి,నరసింహారెడ్డి, రాఘవేంద్రారెడ్డి,పెంచికలపాడు మక్బుల్,సుల్తాన్‌భాష,కౌన్సిలర్లు ఖలీల్,దస్తగిరి,కుమార్,మద్దిలేటి,బాజారి,విజయుడు,కెడిసిసి డైరెక్టర్ సత్యాలు, ప్రవీణ్ ,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితా కుటుంబానికి ఆర్ధిక సాయం

**మిడుతూరు, ఫిబ్రవరి03, ప్రభాతవార్త ;** చౌట్కూరు గ్రామ సచివాలయం పరిధిలోని చౌట్కూర్ గ్రామ నివాసి అయిన దూదేకుల బాషా శుక్రవారం ఉదయం 7 గంటలకు టీబీ వ్యాధితో బాధపడుతూ గ్రామంలో మరణించాడు. వైఎస్సార్ బీమా పథకంలో భాగంగా మండల అభివృద్ధి అధికారి ఆదేశాల మేరకు తక్షణ సాయం కింద మట్టి ఖర్చులకు గానూ నామినీ సతీమణి దూదేకుల షరిపాబీకి రూ.10 వేలను గ్రామ సర్పంచ్ కె.మదార్‌సాహెబ్ చేతులమీదుగా గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఎం.రవీంద్రబాబు, ఎస్.బీజాన్‌బీ సమక్షంలో అందజేశారు. అనారోగ్యంతో ఇంటి యజమాని మృతి చెందడం బాధాకరమన్నారు. ఆపద సమయాల్లో ప్రభుత్వం బాధితా కుటుంబానికి అండగా ఉంటుందన్నారు. వైఎస్సార్ బీమాను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంక్షేమ అధికారి గొల్లసామన్న, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

